

## "బొమ్మాలమ్మా, బొమ్మలు!"

పశ్చిమ జర్మనీలోని నరింబర్గ్‌లో అంతర్జాతీయ బొమ్మల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనలో చేతితో తయారుచేసిన బొమ్మలు అత్యధిక ధరలకు అమ్ముడుపోయాయి ఈ బొమ్మలను పశ్చిమజర్మనీలోని "కాథ్రైకూస్" కంపెనీవారు తయారుచేశారు. ఎంతో సహజత్వం ఉట్టిపడే ఈ బొమ్మల తయారీ వెనుక 70 సంవత్సరాల అనుభవం వుంది. జుత్తు సహజంగా దువ్వడానికి వీలవుతుంది. ఇందులోని అతిపెద్ద బొమ్మ తయారుచేయడానికి 12 గంటలు పట్టింది. ఈ బొమ్మ ఖరీదు 320 జర్మనీ మార్కులు. (షుమారు 800 రూపాయలు). ఈ బొమ్మలు అతి ఎక్కువ ధరకు అమ్ముడు పోవడంవల్ల పనితనానికి, శ్రమకు నిజమైన ప్రోత్సాహం లభించిందని భావిస్తున్నారు.

వుంటే ఆడి నవ్వుకి గుండాగి గుటుక్కు మనుంటాయి. "ఆర్నీ.... పాలేరు నంజ కొడుకు పరకిలువ సెయ్యని బక్క నాకొడుకు.... ఆడు.. ఆడు.. మనపై కత్తి కటడంవా? కత్తికట్టి బతికి బట్టకట్టడంవే?" అని యింకోసారి నవ్వాడు.

"ఆడికి బట్ట కట్టాలన్న యావ ఏమాత్రం నేదన్న చంగతి పొద్దున్నాడ్ని సూసిన పెతీవోడూ సెప్పగల్డు" ఆలమండ పుగాక్కాడ నోటితో కొరికి తుపుక్కున ఊసి అన్నాడు వీరన్నాయ్డు.

ఆట ఆగిపోయిందం!

అందరూ ఆ వుదయం జరిగిన సంగతి గురించే ఆలోసిత్తున్నారు.

"అయితే ఏం దంటావ్!" అడిగాడు మునుసామి సివరికి.

"రేతిరి ఆడిబొట్టి మన సేతుల్లో సెడిందా? గుంటొంట్లో కండలున్నట్టే గుండె బలంవూ వుంటదనుకున్నాంగానీ గుండాగి గుటుక్కుమంటదని మన కెరికా? ఆనక దాన్ని ముతేలమ్మ సెరువులో పారేసినాంవా? అదే చమయానికి ఆడిబొట్టి కోసం ఆ నాకొడుకు కొండడు గాడీడ కొచ్చినాడా వాడవాడంతా ఎంటెట్టుకొని" అన్నాడు వీరన్నాయ్డు.

"అవును వొచ్చినాడు కానీ ... ఆ గుంటని మనం సెరిసినట్టుగానీ.... దాన్ని సెరువులోకి యిసిరెయ్యడంగానీ ఆడు సూన్నేదే! అంచాత ఆడికి మనమీద అనుమానం పిసరంత రావడానికి అవుకాసం నేగంటాను" వోదించాడు కిస్టప్ప.

"ఆడి కనుమానం వొత్తేమాత్తరం?" పెదపులిలా అరిశాడు మునుసామి. పల్లు కొరికాడు. అల్లుడి భుజం తట్టాడు. ఆనక మీసం మెలేశాడు. "అస్సలు నాదే బుద్ది తక్కువ పని. ఆనంజకొడుకు నవ్వుడిడిసి పెటడం పెమాదమని ఆలోపించనేదు. నిజంవే! ఆడి సంగతిప్పుడే తేల్చెయ్యాల" అని లేచాడు.

"ఆగు మాంవా! వొరచం! యమా వొరచం కురుత్తుందా? యియ్యాలప్పుడు." ఆపబోయాడు వీరన్నాయ్డు.

"నేదు. యిప్పుడే ఎల్లాల. ఆడుదుయంవే అన్నాడు నా బొట్టిని పొట్టెట్టుకున్న నాకొడుకుల్ని ఈ రేతిరికే మట్టెటక పోతే నానో అబ్బా. అమ్మకి పుట్టినోణ్ణి కాదని. ఆడ్ని సూస్తే మనమీద వనుమాన మొచ్చినట్టే అవుపిస్తది" అని సెప్పులు తొడుక్కున్నాడు. ఆనక బయట వొరసం సంగతి గురుతొచ్చి ఆ పెయత్నం మాని గొడుగు తీశాడు. వీరన్నాయ్డు లేశాడు. కిస్టప్ప కూడా. మునుసామి రంగడివొంక సూశాడు. ఆడింకా బొమ్మలా గుడ్లు నిలేసి సూత్తన్నాడు.

మునుసామి కడుపు తరుక్కుపోయింది. అల్లుడికోసం ఆడి సుకంకోసం ఏటి సెయ్యడాని కయినా రెడియే.

"అల్లుడూ సచ్చిందాని గురించేనా నీ బెంగ" అడిగాడు.

"నేదు."

"అది కాబోతే దాని అయ్యామ్మలాంటి గుంటన్నూచ్చిపించు తెస్తాను. కాని యిప్పుడు నెగ్గు. ఆ కొండడి గాడంతు సూడాల" అని అల్లుడి భుజం పట్టుకు లేపాడు. రంగడు లేశాడు.

గాలి రివ్వాటులు ఎక్కువయినాయి.

తోకమీద తొంగున్న కుక్కపిల్లలా ఊరుంది. ఆకలితో నకనకలాడే నంటి దాన్లా వాడుంది. అల్లరి సేసే పిల్లలా ఏరు పారుతోంది.

అక్కడ....

కొండడు ఆడికొక్కండంత బల మొచ్చింది. అయిదడుగుల మనిసే ఆడు కానీ కానీ ఆడిప్పుడు సూపరుమేను. సూరీడులా మండుతున్నాడు. ఆడి కడుపు అగ్గి గుండం లాగుంది. ఎయ్యిసేతుల్తో పని సేస్తన్నాడు. బలంవంతా కూడగీసుకొని నలుగు దించుతున్నాడు.

ఆడి కళ్లు సింత నిప్పుల్లాగున్నాయి.... ఆడి కళ్ళల్లోంచి నెత్తురుసుక్కలు రాలుతున్నాయి. ఆడి ఆలోసనలు నిన్నటి సుట్టూ తిరుగుతున్నాయి.

నిన్న సాయింత్రం....

"ఉరే కొండా...." పిలిశాడు మునుసామి.

"బాబు."

"సిన్నమ్మగోర్నుండికబురొచ్చినాది."

సిన్నమ్మగోరి పేరు సెప్పగానే కొండడికి సెప్పనలివిగాని సంతోసం. సిన్నమ్మగోరు అని పిలవబడే "రామలచ్చిమి" పుట్టకముందే ఆడు అ యింటో పాలెరుగ సేరాడు. ఆ యమ్మ ఆడి సేతులమీదే పెరిగింది. ఆడు చెణం కనిపించకపోతే "కొండా .... కొండా" అని కొంపంతా యెతికేది. ఆడికి ఆ యమ్మంటే పేనం. ఆ సిన్నమ్మ నించి కబురొచ్చింది. యిప్పుడు

పట్నంలో అత్తారింట్లో వున్నది. ఆ అమ్మ పుట్టిన రెండేల్లకే "రామి" పుట్టింది. "రామి" గురుతుకు రాగానే ఆడి ఒళ్ళు జలదరించింది. రగతం సల్లబడింది. పలు గిడిసిపెట్టి "రాఁవీ" అని అరిసి సెరువ్వొడ్డున కూలబడ్డాడు.

"అంచాత యియ్యాల నువ్వు పట్నం ఎల్లాల" అయ్యగారి మాటలు గురుతొచ్చాయి కొండడికి. గబాల్న లేశాడు. పలుగందుకున్నాడు. ఆడికి మల్లా అంతా గురుతొస్తోంది.

అయ్యగారిచ్చిన ఆవకాయ పచ్చడీ కాకుండా ఆడి సేతిమీద పండిన దోస కాయలు అవీ కూడా ఒట్టుకొని శికాకుళం ఎల్లి సిన్నమ్మగోరి కిచ్చాడు. సిన్నమ్మ ఎంత సంబరపడిందీ. ఆయమ్మ మాత్తరం "ఉరే కొండా! ఈ లంగాలూ, వోనీలు రామికియ్యరా! ఈ మిటాయి కూడా.... నువ్వు తినీసేవ్...." అని రామి కోసం శానా శానా యిచ్చింది. పట్నం యెంతో దూరం కాదుకదా. బస్సులో అరవై పైసల సార్జీ. అంచాత ఆయాల రేతిరే తిరిగొచ్చేశాడు. ఇంట్లో రామినేదు. మాఁవున్నాడు. "మాఁవా! రాఁవేదీ?" అడిగాడు. ఆ మాఁవ అనబడే ముసిలోడు నింపాదిగా లేశాడు. ఒళ్ళంతా సింకిదువ్వటి సుబ్బరంగా కప్పుకొని బొడ్లోని సుట్టతీసి కుంపట్లో యెలిగించి గుప్పున పొగ వొదుల్తూ "బంగారంనాంటి నిద్దర పెడగొట్టావ్ ఏటి సంగతి" అని నింపాదిగా అడిగాడు. ముసిలాడ్ని ముద్దలోకి ఎమిక నేకుండా తన్నాలనిపించినా ఆపుకొని "రాఁవేదీ" అడిగాడు కొండడు.

"రాఁవా?"

"ఆఁ"

"అయ్యగోరింటికి ఎల్లినాది"

"అయ్యగోరింటికా?"

"అవును. సందేల ఎందుకో కబురొచ్చినాది. నువ్వు కబురెట్టావనుకున్నాను. ఏం రానేదా?" అనడిగి సుబ్బరంగా ముసుగేసుకొని తిరిగి తొంగుండిపోయాడు ముసిలోడు. కొండడికేం తోసలేదు. పరుగూ నడకతో వాడదాటి, ఎరుదాటి అయ్యగోరింటికెళ్ళాడు.

"ఏందిరా కొండా? శికాకుళమెల్లి వొచ్చేసినావా?" అని పలకరించాడు పెదపాలేరు.

"రాఁవేదీ" గాబరాగా అడిగాడు కొండడు.

"ఏటి? రాఁవా? సేనాసేపయిందే ఎల్లిపోయి" అని ఆశ్చర్యంగా సూశాడు.

కొండడికి బయమేసింది. మల్లా ఊరినుంచి వాడకి పరిగెత్తాడు. వాడంతా లేపాడు. రామి కన్పించలేదని అరిశాడు. ఏడిశాడు.

యింతలో "జోసేపు" పరుగునొచ్చి "రామి సెరువొడ్డు బంగళా వొయిపు కారేజీ వొట్టుకొని ఎల్లడం సూశానన్నాడు.

అంతే!

అందరూ బంగళాకెళ్లారు.

"అయ్యో! రాఁవి కన్పించనేదా? రంగా.... కిస్టప్పా.... యీరన్నా.... లెండి లెండి ఎతుకుదాం" అని గాబరాపడ్డాడు మునుసామి.

తెల్లారింది.

రామి సెవంగా ముత్తేలమ్మ సెర్వులో తేలింది.

జోసేపు ఏదో సెప్పబోయాడు.

జోసెఫ్ రామికోసం పెయత్నించడం తాము కళ్ళారా సూశామని కొందరు "పెద్ద మనుసులు" సాచ్చీకం సెప్పారు.

మున్సీబు పోలీసోల్ని పిలిపించాడు.

సెవం ఆసుపత్రికీ....

జోసేపు జైలుకీ....

"అయ్యో! నా కొడుకో!" అని జోసేపు ముసిలి తల్లి గుండాగి పడి సచ్చింది.

కొండడేడిశాడు. మునుసామి ఓదార్చాడు.

కొండడు నెత్తి కొట్టుకున్నాడు. రంగడు కూడా ఏడిసేడు. కొండడి నోదార్చడం యెవుడితరం. ఒక్కగానొక్క బొట్టి. పేనంలోపేనం వదారేల్లునిండని పసికందు. దాన్ని పూరు పొట్టెట్టుకుంది.

కొండడికీ అనుబవంకొత్త. కాని వూరికొక్క త్తకాదు. వాడకొక్క త్తకాదు. అడపా దడపా ముత్తేలమ్మ సెరువులో అన్నెం పున్నెం ఎరుగని పిల్లలు తేలడం జరుగుతున్నదే. ఎవుడో జోసేఫో, సోమన్నో

# మా పాఠకులకు....

పత్రికా ప్రచురణకు అవసరమైన న్యూస్‌ప్రింటు, ఇతర ముడి ఫిలిం వస్తువుల ధరలు పెరిగినందున ఏప్రియల్ 4 వ తేదీన వెలువడే సంచిక నుండి ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక ధర తప్పనిసరిగా పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది.

## కొత్తరేట్ల ప్రకారం చందా వివరములు:

## ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

విడిప్రతి: 90 పైసలు

| | ఏజంటు ద్వారా రు. పై | పోస్టు ద్వారా రు. పై |
|---|---|---|
| 3 నెలలకు | 11-70 | 12-35 |
| 6 " | 23-40 | 24-70 |
| 12 " | 46-80 | 49-40 |

పత్రిక నిర్వహణ వ్యయం ఎంతగానో పెరిగినప్పటికి ఆ భాగంలో కొంత మేరకు మాత్రమే పాఠకులు భరించవలసి వచ్చినందుకు సహృదయతతో పరిస్థితులను అర్థంచేసుకొని మాతో సహకరించవలసినదిగానూ అభిమానులను కోరుతున్నాము.

బిజినెస్ మేనేజరు
"ఆంధ్రజ్యోతి"

N· B: 4-4-1980 తేదీకి పూర్వపు పోస్టలు చందాల గడువు కొత్త రేట్ల ప్రకారము సవరించబడును.

రత్నన్నోళ్ళ కటకటాలెనక్కి—ఎల్లటమూ నూ! కొండడింతకు రెండుమూడుసార్లు బంగళాలో యిరిగిన గాజులూ. నలిగిన పువ్వులూ సూశాడు. ఆడికంతా అర్థమయింది. ఆడి గుండె మండే సూరీడయింది. ఆడి కళ్ళు సింత నిప్పులయాయి. ఆడి నోట్నుంచి మాటలు రానేది. పిడుగులు రాలాయి.

"నా బొట్టిని పాడెట్టుకున్న నా కొడుకుల్నీ రేత్తిరికే మట్టెట్టకపోతేనానో అబ్బ. అమ్మకి పుట్టినోన్ని కాదని" - అదంతా ఆడి మనసులో మెదులుతోంది.

వాన యింకా ఉధ్రుతమయింది.

ఆడిపనికూడా అయిపోవచ్చింది. యింక కొన్ని సెనాలకీ సెరువుకి గండి పడుతుంది. పికపికలాడే సెరువు పాతికూళ్ల కొక్కటే సెరువు.... ఏభై ఎకరాల పెద్ద సెరువు. గండి పడుతుంది. ముందుబంగళా ముంచుతుంది.

అదే సమయంలో.

"అల్లుడూ! ఈరన్నా! ఈ రేతిరే కొండడిగాడి సెవం సెరువులో తేలాల" అని టార్చిలైట్లు ఏసుకుంటూ ఆ వారసంలో బంగళా బయటపడ్డాడు, మునుసామి.

తళుక్కున మెరిసిందో మెరుపు....

వెలుగులో పలుగు పైకెత్తి సెరువు గట్టుపై కొండడు....

"ఎవుడాడు?" ఊరూవాడా అదిరినట్లరిశాడు మునుసామి.

కొండడు మాటాడనేదు. ఆడి దుషంతా పనిమీదే వుంది. సెరువుకి గండి పడాల. బంగళా మునగాల. ఆడికి తెల్సు. నీటి ఉధ్రుతానికి బంగళాలో ఉన్న మనుసులే కాదు. ఊరు ఊరంతా మునుగుతుందని. వారదొచ్చి పారుతున్న ఏరుదాటి ఏ ఒక్కడూ అవుతలి ఒడ్డు సేరనేడని.




మునుసామి, మిగతా ముగ్గురూ కొంచెం ముందుకొచ్చారు.

బయంకరంగా వోన.

సుట్టూ సీకటి.

సెట్లు మట్టి కరుత్తున్నాయి.

పెలయం.... పెలయంలాంటి గాలీవోన.

మునుసామి అడుగు ముందేశాడు.

"ఎవుడా నంజకొడుకు. మాట్లాడ్డేం" అరిశాడు.

తళుక్కున మెరుపు.

మెరుపులో కొండడు.

"కొండా!" నలుగురూ ఒక్కసారే అరిశారు.

"ఎయ్యి గొడ్డుల్ని తిన్న రాబందు వొక్క గాలోనకే సచ్చిందిరా నా కొడక" అంతే. కొండడు మరి మాటాడలేదు. "ఆ(" అని అరిశాడు నేల కూలుతూ.

మళ్ళీ తెల్లారింది.

ఊరంతా గండి పూర్తిగా కప్పుతున్నారు.

మునుసామి పగయిరాలు సూపరు వొయిజింగ్ సేస్తన్నారు.

కొండడి సెవం సెరువులో కూడా తేల్లేదు....

గండి పడాల్సిన సోట మట్టి కిందుంది.

రంగడు కూడా నాల్గు పారల మట్టి ఆడి సమాధి మీద ఏస్తుంటే మునుసామి సన్నగా నవ్వుతున్నాడు.

గండిపని మాజోరుగా సాగుతోంది. ★




# సిటీ పబ్లిక్ స్కూలు

మేరీస్టెల్లా కాలేజి ఎదురుగా, విజయవాడ-8.

చీఫ్ ఎడ్వైజర్ : R. V. హనుమారెడ్డి M. A., DIP. E. V. G. (N.C.E.R.T)

మాజీ ప్రిన్సిపాల్ : S.R.R. & C.V.R. Govt College and PRINCIPAL SAPTAGIRI COLLEGE.

మీ పిల్లలకు నవీన విద్యావిధానము, మానసిక తత్వబోధనా పద్ధతులలో మా స్కూలు ప్రత్యేక శిక్షణ యిస్తుంది. లోయర్ కె. జి. నుండి 6వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం మాత్రమే!

- హాస్టలు వసతి, బస్సు సౌకర్యము కలదు.
- ప్రతి తరగతికి 30 సీట్లు మాత్రమే పరిమితం!

సెక్రటరీ : యలమంచి పాపారావు, D. H. P., F. P. A.

VANI PUBS.